**విజయవాడ నగర ఉప పోలీస్ కమీషనర్ వెస్ట్ జోన్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.31-01-2022.**

# <u>అస్లామ్ మృతికి సంబంధించి జరుగుతున్నకేసు దర్యాప్తు అంశాల గురించి</u>

ది. 14/15. 01. 2022వ తేదీ రాత్రి సమయంలో విజయవాడ పంజా సెంటర్, మస్తాన్ వీధిలో నివాసం ఉంటున్న సయ్యద్ అస్లామ్(44) తన మొదటి భార్య ఇంటిలో మరణించడం జరిగింది. మరణానంతరం ది. 15. 01. 2022వ తేదీన అస్లామ్ మృతదేహాన్ని సందర్శన నిమిత్తం ఉదయం నుండి అయన ఇంటి వద్ద ఉంచి, బంధువులు మరియు స్నేహితులు సందర్శన అనంతరం వారి సాంప్రదాయాల ప్రకారం రాత్రి 08. 30 గంటల ప్రాంతంలో సమీపంలో ఉన్న మసీదిలో ప్రార్ధనల అనంతరం అక్కడ నుండి తారపేటలో ఉన్నటువంటి కబరస్తాన్‌కు తీసుకుని వెళ్ళి అక్కడ బంధువులు మరియు స్నేహితుల సమక్షంలో రాత్రి సుమారు 10. 00 గంటల ప్రాంతంలో ఖననం చేయడం జరిగింది.

ఈ కేసులో మృతుడు అయిన సయ్యద్ అస్లామ్(44)కు నాలుగు సంవత్సరాల క్రితం కరీమున్నీసా అనే యువతితో రెండవ వివాహం జరిగినట్లు, అస్లామ్ మృతి అనంతరం అమె తన భర్త మృతి పైన అనుమానం ఉన్నదని ది. 19. 01. 2022వ తేదీన కొత్త పేట పోలీస్ స్టేషన్‌లో రెండవ భార్య ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో క్రైమ్. నెం. 51/2022 సెక్షన్ 174 సిఆర్. పి. సి. (అనుమానాస్పద మృతి) క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా ది. 20. 01. 2022వ తేదీన పశ్చిమ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, విజయవాడ నగరం వారి ఆధ్వర్యంలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన టీమ్ ఆఫ్ ఫారెన్సిక్ డాక్టర్స్ పర్యవేక్షణలో మృతుడు అయిన అస్లామ్ మృత దేహాన్ని తారపేట కబరస్తాన్ నుండి వెలికి తీసి కబరస్తాన్ నందే పై అధికారుల సమక్షంలో పై కేసులో సాక్షులను విచారించి శవ పంచనామ మరియు శవ పరిక్ష నిర్వహించడం జరిగింది. సదరు శవ పంచనామ మరియు శవ పరిక్ష కార్యక్రమమును చట్టపరిధిలో వీడియోగ్రఫీకూడా చేయించడం జరిగింది.

శవ పరిక్ష సమయంలో మృత దేహం నుండి రసాయనిక పరిక్షలకు పంపు నిమిత్తం మరియు హిస్టో పేతాలజి పరిక్షలకు పంపు నిమిత్తం కొన్ని శరీర అవయవాల భాగాలను ఫారెన్సిక్ ప్రొఫెసర్స్ భద్రపరచడం జరిగింది. పై కేసులో ప్రాధమిక పోస్ట్ మార్టమ్ రిపోర్ట్ అందిన వెంటనే ది. 24. 01. 2022వ తేదీన సదరు భద్రపరచిన మెటీరియల్ ఆబ్జెక్ట్సను రసాయనిక పరిక్షలకు మరియు హిస్టో పేతాలజి పరిక్షలకు పంపడం జరిగింది.

కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటి వరకు ఈ కేసులో 20 మంది సాక్షులను విచారించి వారి యొక్క స్టేట్‌మెంట్స్‌ను రికార్డు చేయుట జరిగింది. అదేవిదంగా పై కేసులో మృతుడు అయిన అస్లామ్, ఫిర్యాది మరియు అనుమానితుల యొక్క కాల్ డేటాను సంబంధిత శాఖల ద్వారా సేకరించి విశ్లేషించడం జరుగుతుంది. అదేవిధంగా మృతుడు అయిన అస్లామ్ ఇంటి ఆవరణలో ఉన్న సీసీ కెమేరాలకు సంబంధించిన డి. వి. ఆర్. లను కూడా కేసు దార్యప్తులో భాగంగా స్వాధీనం చేసుకుని సదరు డి. వి. ఆర్. లో ఏవైనా డేటా డిలేట్ చేశారా లేదా దానిని నాశనం చేయుటకు ప్రయత్నం జరిగిందా అన్న అంశాలను విశ్లేషించు నిమిత్తం ఫారెన్సిక్ డిపార్ట్‌మెంట్‌కు పంపడం జరుగుతుంది. అదేవిధంగా నేరస్థలం సమీపంలో ఉన్న సీసీ కెమేరా ఫుటేజ్‌లను సేకరించి వాటిని విశ్లేషిస్తూ అన్ని సాంకేతిక పరమైన అంశాలను కూడా కేసు దర్యాప్తులో భాగంగా విశ్లేషించడం జరుగుతుంది. ఈ కేసులో అనుమానితులను కూడా అన్ని కోణాలలో ప్రశ్నించడం జరిగింది. విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు సిటీ టాస్క్ ఫోర్స్ వారి సమన్వయంతో సమగ్రంగా దర్యాప్తు చేయడం జరుగుతుంది.

పై కేసులో వచ్చిన ప్రాధమిక పోస్ట్‌మార్టం రిపోర్టును అనుసరించి అన్ని కోణాలలో కచ్చితమైన దర్యాప్తులో భాగంగా సేకరించ బడిన మెటీరియల్ అబ్జెక్ట్సను రసాయనిక పరిక్షలకు మరియు హిస్టో పేతాలజి పరిక్షలకు పంపడం జరిగింది. సదరు పరిక్షల ఫలితాలను అనుసరించి ఫైనల్ పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లోని అంశాలను కూడా తదుపరి దార్యప్తులో భాగంగా త్వరలో వెల్లడించడం జరుగుతుంది.

--x--